
# ప్రార్థన

పెనుమాక నాగేశ్వరరావు



ఆ రోజు ఆఫీసులో అందరిదీ ఒకటే విషయం పై చర్చ. అనంత రామయ్యగారి అబ్బాయి ఆత్మహత్యా ప్రయత్నం గురించే అందరం మాట్లాడుకున్నాం. పదమూడు సంవత్సరాల పిల్లవాడికి అసలు చనిపోవాలనిపించడం, అందుకుగానూ ఆత్మహత్యకు పూనుకోవడమూ హతాశుడ్ని చేసింది నన్ను.

అత్తగారి ఆరళ్లకు తట్టుకోలేకనో, తాళి కట్టినవాడు తప్ప తాగి చావగొడుతుంటేనో ప్రాణాలు తీసుకునే అబలల గురించి విన్నప్పుడో, భార్యా పిల్లల్ని పోషించ లేక అసువులు బాసిన అసమర్థుల్ని గురించి విన్నవుడో జాలిపడటం, బాధపడటం సహజం.

కానీ అభం శుభం తెలియనివాడు అమ్మానాన్నల ముద్దు ముచ్చట్ల మధ్యన అపురూపంగా పెరుగుతున్న పదమూడేళ్ల పసివాడు ఆత్మహత్య చేసుకుని చనిపోవాలనుకుంటే, ఆ తప్పు ఎవరిది?

ఆత్మ అంటే ఏమిటో కూడా తెలియని పసివాడు చనిపోయే ప్రయత్నం చేయడం.... ఎందుకో ఆ వార్త నా మనసును కలచి వేసింది. ఎంతగా ప్రయత్నించినా నా ఆలోచనలు ఆ విషయం నుంచి వేరే వైపు మళ్లటం లేదు.

"అసలీ చదువులేమిటీ... ఈ పరీక్షలేమిటండీ బాబూ... మూడు సంవత్సరాలు నిండీ నిండక ముందే యల్కేజీలు,

కిండర్ గార్టెన్‌లంటూ పసి గుడ్డును కర్కశంగా కాన్వెంట్లకు పంపటం ఎప్పుడు మాను కుంటారో... అప్పుడు... అప్పుడు బాగుపడతారు పిల్లలూ, తల్లితండ్రులూ కూడా' చెప్పేడు మురళి.

"చదువు అంటే సర్టిఫికెట్లయి పోయిందండి. పిల్లవాడ్ని ప్రమోట్ చేయటమే పరీక్షల ప్రధాన లక్ష్యం అయిపోయింది" అని నిట్టూర్చాడు శంకర్.

"ఎలాగోలా పిల్లల్ని పరీక్షల్లో ప్రధమ శ్రేణిలో పాస్ చేయించి, అటు తర్వాత వాళ్ల ఫోటోల్ని, వివరాల్ని పత్రికల్లో ప్రకటించి తద్వారా తమ తమ కాన్వెంట్లకూ, కాలేజీలకూ డిమాండ్ పెంచుకోవటంతప్ప చదువు ఎవరు చెబు తున్నారు సార్" సావధానంగా తన అభిప్రాయం వెలిబుచ్చాడు అవధాని.

ఆఫీసు అయిపోగానే అయిదారుగురం కలసి అనంతరామయ్య గారింటికి వెళ్లాలని నిర్ణయించుకున్నాం.


"పిల్లవాడు ఇంకా హాస్పిటల్లోనే వున్నాట్టగా... మనం ఆయన ఇంటికి ఎందుకు? ఏకంగా హాస్పిటల్‌కే వెళ్తే పిల్లవాడ్ని చూసినట్లూ ఉంటుంది, అనంతరామయ్యని పరామర్శించి నట్లూ ఉంటుంది" చెప్పేడు కోదండం.

అందరం అందుకు సమ్మతించాం.

అనంతరామయ్య కొడుకు ఏడవ తరగతి చదువుతున్నాడు. పేరు సుధాకర్. ప్రస్తుతం పరీక్షలు రాస్తున్నాడు.

తన కొడుకు చాలా తెలివి గలవాడనీ, స్కూల్లో నిర్వహించే రకరకాల పోటీల్లో వాడికే ఎక్కువ బహుమతులు వస్తాయని అనేక సందర్భాల్లో చెప్పేడు అనంతరామయ్య. ఏ విషయమైనా చెప్పగానే గ్రహించేవాడి సూక్ష్మగ్రాహిత్వం గురించి నాతో చెప్పి ఎలాగయినా, ఎన్ని కష్టాలు పడినా వాడ్ని గొప్ప చదువు చదివించాలని ఉందని చెప్పుకుని సంబరపడుతుంటాడు అనంతరామయ్య.

అలాంటి వాడు పరీక్షల కోసం రాత్రిం బవళ్లు కష్టపడి చదివి పరీక్ష రాయటానికి వెళ్లాడట. అక్కడ కొందరు పుస్తకాలు చూసి రాస్తున్నారట. మరి కొందరికి మాస్టార్లే దగ్గరుండి చెప్పి రాయిస్తున్నారట. ఇవన్నీ చూసిన ఆ




పసివాడి మనసులో ఎంతటి పెను తుఫాను చెరేగిందో మరి, ఎంతటి ఆవేదనకు గురయ్యాడో, ఇంటికి వచ్చి అమ్మ చీరెను గొంతుకు బిగించుకుంటుండగా పక్కింటి బామ్మగారు పరుగు పరుగున వచ్చి వాడ్ని కాపాడిందట. తన ప్రయత్నం బయట పడిందన్న భయంవల్ల షాక్‌కు గురయ్యాడు కాబోలు స్పృహ తప్పేడుట. ఇదంతా మా కోలిగ్ ఏకాంబరం చెప్పిన వివరం."రోజులెట్టా ఉన్నాయంటే మా మనవడ్ని ఇంట్లో గోల చేస్తున్నాడని రోజా ఓ గంట అలా పక్కింట్లో నలుగురు పిల్లలకు అఆలు దిద్దిస్తున్న ఆచారి గారి అమ్మాయి దగ్గరకు పంపేరు మా కొడుకు, కోడలు."

"పిల్లలు గొడవ చేయక వీరూ, నేను చేస్తామట్రా గొడవ. పాలు తాగే పసివాడికి పాఠాలెందుకు అప్పుడే అని నేనంటే వినిపించుకోకుండా వాడికో పలక బలపం కొనిచ్చి పంపసాగేడు."

"మొదటి రోజున ఆ చదువు చెప్పే అమ్మాయి మరో పదేళ్ల పిల్లని మా ఇంటికి పంపి ఏమని అడిగి రమ్మందో తెల్సా" అంటూ మా అందరి వంక చూసి సిగరెట్ నోట్లో పెట్టుకున్నాడు మరో మూడేళ్లల్లో రిటైరవ్వ బోతున్న పార్థసారథి గారు.

ఏ విషయాన్నయినా కథలు కథలుగా చెప్పటంలో ఆరితేరిన ఆయన, మా అందరికీ ఆసక్తి కలిగించేందుకే అలా మధ్య మధ్యలో కొంత విరామం ఇస్తుంటాడు.

"నీ అన్యాయం పాడుగాను... మీ బాబు ఇంగ్లీషు మీడియమో... తెలుగు మీడియమో అడిగి రమ్మన్నారండీ టీచరుగారూ" చేతులు కట్టుకుని భయం భయంగా, వినయంగా అడిగిందయ్యా. ఇక చెప్పండి ఈ వేలంవెర్రి ఎంతగా ఉందో" అంటూ ముగించాడాయన.

సాయంత్రం ఆఫీసు టైం కాగానే అందరం అనంతరామయ్యను కలుసుకునేందుకు హాస్పిటల్‌కు బయల్దేరేం.



కొత్త నవల

పాత పుస్తకాల షాపు బండీ దగ్గర ఆరగంటకు పైగా నిలబడి ప్రతి పుస్తకం తిరిగేస్తున్న కళ్లజోడు రావుని షాపువాడు అడిగాడు --

"ఏంటిసార్! వెతుకుతున్నారు?

"కొత్త నవలకి ప్లాటు".


-దుర్గ

"పిల్లలు పుట్టీ పుట్టకముందే అంతవారు కావాలి, ఇంతవారు కావాలని కలలుకంటూ, తమ కోరికల్ని, ఇష్టాల్ని వాళ్ల ద్వారా తీర్చుకోవాలనుకోవటం, నిద్రలేస్తూనే బడికి బయల్దేరటం, దీపాలు పెట్టే సమయానికి ఇంటికి చేరడం, బాల్యాన్ని అనుభవిస్తున్నారటండీ అసలీ నాటి పిల్లలు పాపం" పిల్లల పట్ల తన సానుభూతిని ప్రకటించాడు శంకర్.

మాటల్లోనే హాస్పిటల్ చేరేం. గేటు దగ్గరే ఎదురయ్యాడు అనంతరామయ్య. బాగా నీరసంగా ఉన్నాడు. ముఖమంతా పీక్కు పోయింది. బహుశా రాత్రంతా నిద్రపోని కారణంగా కాబోలు కళ్లు ఎర్రగా ఉన్నాయి.

అతనికి ధైర్యం చెప్పి, పిల్లవాడ్ని కోప్పడ వద్దని, అనునయంగా చెప్పి ఒప్పించమని అనంతరామయ్యకు హితవు చెప్పి ఓ అరగంట గడిపి ఎవరి దారిన వాళ్లం ఇంటి ముఖం పట్టాం.

మురళి వాళ్ల ఇల్లు, మా ఇల్లు పక్క పక్క వీధుల్లోనే కావటంతో అమలులో ఉన్న విద్యా విధానం గురించి, రేంకుల కోసం రేసుల్లోలా



## జమునకు టీచర్ జగ్గయ్య

"ఈ మధ్య వస్తున్న తెలుగు చిత్రాలను చూస్తూంటే పాత తరం నటులైన మేము రాజీపడలేక పోతున్నాం. కుటుంబంతో సినిమాకు వెళ్లాలంటేనే భయం వేస్తుంది. కేవలం సెక్స్‌భూతం విశృంఖల విహారంతో కాసులు కూడగట్టుకోవాలను కోవడం నిర్మాతల అవివేకం. ఈ చిత్రాలని విద్యార్థులే బహిష్కరించి సమాజానికి మార్గదర్శకులు కావాలి". అన్నారు జగ్గయ్య.

జగ్గయ్య 1947లో దుగ్గిరాల హైస్కూల్లో ఉపాధ్యాయుడుగా పని చేసినప్పుడు నటి జమున ఆయన వద్ద చదువుకుంది.

సేకరణ: **అట్లూరి. శరత్‌బాబు**

పరుగుల గురించి మాట్లాడుకుంటూ ఇళ్లు చేరేము.

ఇంట్లోకి అడుగు బెడుతుండగానే సుడి గాలిలా పరుగుపెడ్తూ ఎదురు వచ్చాడు మా అబ్బాయ్ సురేష్.

"నాన్నా! ఇవ్వాళ పరీక్ష అదర గొట్టేశాను. పుస్తకాలు చూసుకుంటూ రాసినా ఎవరూ పట్టించుకోలేదు. అన్నీ తెలిసిన ప్రశ్నలే అయినా ఫస్ట్ మార్క్ తెచ్చుకోవచ్చు కదా అని నేనూ అన్నీ చూసే రాశాను. అయినా కాపీ కొట్టినట్టు అనుమానం రాకుండా ఉండేటట్లు రాశాలే" సంబరంగా చెప్పిన వాడి మాటలకు సమాధానం చెప్పకుండానే లోనికి నడిచాన్నేను.

వాడు చేసింది తప్పేనని తెలిసినా వాడ్ని మందలించేందుకు కడుపు తీపి అడ్డు వచ్చింది నాకు.

ఇలాంటి అసహ్యపు విద్యా విధానం నుంచి పిల్లల్ని దూరం చేయమని, ఇలాంటి అసహాయత నుండి పెద్దల్ని బయట పడవేయమని మౌనంగా దేవుడ్ని ప్రార్థించాను. ●

